మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

సోమవారం 9 డిసెంబరు 2024



## వనపర్తి నియోజకవర్గంలో రూ. 136 కోట్ల

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన

### - ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డితో కలిసి ప్రారంభోత్సవాలు చేసిన రాష్ట్ర ఆబ్కారీ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు









**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్:** ఆదివారం ఉదయం నుండి నాగర్ కర్నూలు పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి వనపర్తి జిల్లాలో రూ. 136 కోట్ల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన, ప్రారంభోత్సవం చేశారు. పెద్దమందడి మండల కేంద్రం నుండి జాతీయ రహదారి 44 కు వెళ్ళే మోజర్ల వద్ద 3/0-2 కి.మీ వద్ద రూ. 6 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న హైలెవల్ వంతెన నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. వనపర్తి పట్టణానికి తాగునీరు అందించేందుకు రూ. 1.76 కోట్ల వ్యయంతో 5 లక్షల లీటర్ల ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. పట్టణంలోని 5, 18, 19, 20, 21 వ వార్డుల్లో రూ. 50 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న సి.సి. రోడ్ల నిర్మాణానికి ఇందిరా కాలనిలో శంకుస్థాపన చేశారు. బుడగ జంగాల కాలనీలో రూ . 70 కోట్ల అంచనా వ్యయంతో అమృత్ 2.0 పథకం కింద వనపర్తి పట్టణానికి నీటి సరఫరా అభివృద్ధి పనులను శంకుస్థాపన చేశారు. మర్రికుంట మెడికల్ కళాశాల పక్కన రూ. 4 కోట్లతో నూతనంగా మహిళా ఉద్యోగుల వసతి గృహ భవనాన్ని ప్రారంభోత్సవం చేశారు. మెడికల్ కాలేజ్ ప్రక్కన రూపాయలు 5 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న మహిళా సమాఖ్య భవనానికి శంకుస్థాపన చేశారు. రూ. 1.10 కోట్ల వ్యయంతో పట్టణంలోని గ్రంథాలయం పై అంతస్తు భవన నిర్మాణము మరియు మరుగుదొడ్ల నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు అనంతరం గ్రంధాలయ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ తెలంగా అమర వీరులు, ప్రజలు ఏ లక్ష్యం కొరకు అయితే తెలంగాణ సాధించుకున్నామో ఆ లక్ష్యము గత పది సంవత్సరాల్లో నెరవేరలేదని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి దర్శన భాగ్యం ఎవరికి కలిగేది కాదని తెలిపారు ఈ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించడం జరిగిందన్నారు. ప్రగతిబ ్వన్‌కు ముళ్ళకంచెలు తొలగించి ఎవరైనా సరే ముఖ్యమంత్రితో కలిసే అవకాశాన్ని కల్పించామన్నారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లురవి మాట్లాడుతూ ఈరోజు వనపర్తి జిల్లాలో 136 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన ప్రారంభోత్స వాలు చేసుకోవడం జరిగిందన్నారు. డిసెంబర్ 21న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో దాదాపు 200 కోట్ల యం.ఎస్.యం.ఈ.

మిగతా 2లో



# రైతులను నట్టేట ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వం

### - మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్

**మహబూబ్‌నగర్, మేజర్ న్యూస్:** కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నట్టేట ముంచిందని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆదివారం హన్వాడ మండలం కిష్టంపల్లి గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. పండించిన పంటకు అనుగుణంగా కొనుగోలు కేంద్రాలని ఏర్పాటు చేయలేదని అన్నారు. వాతావరణ మార్పులతో వర్షాలు పడుతాయని ఆందోళనలో రైతులు ఉన్నారని చెప్పారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో కనీస మద్దతు ధరకు ధాన్యాన్ని విక్రయించుకోలేని దుస్థితి ఏర్పడిందని తెలిపారు. కనీస మద్దతు ధరకు ధాన్యాన్ని కొని రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేసారు. అన్ని పంటలకు బోనస్ ఇస్తామని

మిగతా 2లో



# ముంపు రైతులకు నష్ట పరిహారం పంపిణీ





**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో గద్వాల మండల పరిధిలోని రేకులపల్లి గ్రామానికి చెందిన రైతులు వ్యవసాయ భూములు కోల్పోయిన వారికి ప్రభుత్వం తరపున నష్టపరిహారంగా ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అందజేశారు. 90 మంది రైతులు భూములు కోల్పోతే రెండు విడతగా 20 మంది రైతులకు 95 లక్ష 16వేలు 667 రూపాయలు నష్టపరిహారం ప్రభుత్వం తరపున లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వర్షాకాలం కృష్ణమ్మ వరదలతో రేకులపల్లి గ్రామంలో సమీపంలోని జెన్కో దగ్గర 67 ఎకరాల వరకు రైతులు తమ భూములను కోల్పోవడం జరిగింది దాదాపుగా 90 మంది రైతులు తమ భూములను త్యాగం చేసి జన్కో లో విద్యుత్ ఉత్పత్తికి సహకరించినందుకే నేడు ప్రజలకు నాణ్యత మైన కరెంటు సరఫరా కావడం జరుగుతుందని పేర్కొన్నారు. రైతులు భూమిని ఎంతో పెద్ద మనసుతో ఆనాడు భూమిని ప్రభుత్వానికి ఇవ్వడం జరిగింది. కావున జెన్కో అధికారులతో పలుమార్లు కలిసి మాట్లాడి భూమిని కోల్పోయిన రైతులను ఆదుకోవాలని వారికి ఏదో రూపంలో ప్రభుత్వం వారికి నష్టపరిహారం అందించాలని కోరడం జరిగిందని, ఈ మేరకు ప్రభుత్వం భూములు కోల్పోయిన రైతుకు ప్రతి ఎకరానికి ఏడు లక్షల రూపాయలు కేటాయించడం జరిగిందన్నారు. రూ.7 లక్షలు కూడా తక్కువని.. ప్రస్తుత భూమి విలువ ధర రూ.30, 40 లక్షల విక్రమం అవుతుందన్నారు. మీ త్యాగం ఎన్నటికీ ఎప్పటికీ మరువలేనని కొనియాడారు. నేడు రెండో విడతలో భాగంలో రేకులపల్లి గ్రామానికి చెందిన రైతులకు 20 మందికి రైతులకు 95 లక్ష 16వేలు 667 రూపాయలు ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం అందించడం జరిగిందన్నారు. అదేవిధంగా త్వరలో మిగిలిన వారికి కూడా ప్రభుత్వం తరపున నష్టపరిహారం హార్థిక సహాయం వచ్చే విధంగా ప్రభుత్వం తరఫు నుంచి కృషి చేస్తామని పేర్కొన్నారు. మీ త్యాగం వల్లనే నేడు విద్యుత్ సరఫరా అవుతుంది కావున గద్వాల నియోజకవర్గం ప్రజల తరపున మీకు ధన్యవాదాలని రైతులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, మాజీ జెడ్పిటిసి రాజశేఖర్, మున్సిపల్ కో.ఆప్షన్ నెంబర్ అబ్దుల్ మోబిన్, నాయకులు హనుమంతు రెడ్డి, రామాంజనేయులు, నాగేంద్ర యాదవ్ పాల్గొన్నారు.

# ఆర్టీసీ అభివృద్ధికి కృషి చేస్తాం

### - ప్రజాపాలన విజయోత్సవ సభలో ఎమ్మెల్యే



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** ఆర్టీసీ సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉండి అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే చిట్టెం ఫర్నికా రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తున్న సందర్భంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన విజయోత్సవ సభ శనివారం ఆర్టీసీ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ కొత్త ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత మొదటి పథకం మహిళల కోసం ఆర్టీసీ తోనే ప్రారంభించామని గుర్తు చేశారు. బస్సులలో పురుషులకు కొంత ఇబ్బంది అయినా ఇటు ఆడవాళ్ళ ఆర్థిక అభివృద్ధికి, ఆర్టీసీ ముందడుగుకు ఎంతో ఉపకరిస్తుందని అన్నారు. స్థానిక డిపోలో కాలం చెల్లిన బస్సుల స్థానంలో 32 కొత్త బస్సుల కోసం వినతులు అందించి మొదటి విడతలో 8 తీసుకురాగలిగామని ఆనందం వ్యక్తం చేశారు. బస్సులు రాని గ్రామాలకు సైతం పల్లె వెలుగులను పంపించే ప్రక్రియకు శ్రీకారం చుట్టమని అన్నారు. అంతకుముందు ఆర్టీసీ డిఎం లావణ్య మాట్లాడుతూ.. మహాలక్ష్మి పథకం ఏర్పాటు చేసిన తర్వాత ఆర్టీసీ లాభాల

మిగతా 2లో

# రైతులను నట్టేట ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

హామీ ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని అన్నారు. రైతులకు ఇప్పటికి పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయలేదని పేర్కొన్నారు. పంటకు పెట్టుబడి సహాయం కింద కనీసం రైతు భరోసా ఇవ్వలేదని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులకు ప్రాధాన్యత ఇచ్చామని అన్నారు. సకాలంలో రైతు బంధు, రుణాలు మాఫీ చేసి కెసిఆర్ ఆదుకున్నారని తెలిపారు.

# ఆర్టీసీ అభివృద్ధికి కృషి చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

బాటలోకి వచ్చిందని, అందుకు సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడం వల్ల ఎంతోమంది ఉద్యోగులు, వ్యాపారులు లబ్ధి పొందుతున్నారని అన్నారు. ఒక్క నారాయణపేట డిపో లోనే ఏడాది కాలంలో కోటిమంది ప్రయాణికులు ఉచితంగా ప్రయాణించి, ప్రభుత్వం ద్వారా ఆర్టీసీకి రూ. 46 కోట్ల ఆదాయం తెచ్చి పెట్టారన్నారు. గమ్యస్థానాలకు ప్రయాణికులను చేరవేయడంతో పాటు మౌలిక సదుపాయాలు, ఉచిత టాయిలెట్స్ ఏర్పాటు చేయగలిగామన్నారు. వివాహాది శుభకార్యాలకు అద్దెకు తీసుకునే బస్సులకు సైతం ధరను తగ్గించి సౌకర్యవంతంగా చేశామన్నారు. గమ్యం యాప్‌తో బస్సుల స్థానాన్ని తెలుసుకోవడం, కార్గో సర్వీస్ ల ద్వారా వస్తువుల రవాణా, డోర్ డెలివరీ చేస్తున్నట్లు తెలిపారు. ఉన్నత విద్య చదువుకునే బాలికలకు సైతం రాయితీ పాసులు కాకుండా ఉచిత రవాణా అందించి విద్యాభివృద్ధికి పరోక్షంగా తోడ్పాటున అందించామన్నారు. ఇటు పుణ్యక్షేత్రాలకు భక్తులను, అటు ఆసుపత్రులకు రోగులను తీసుకెళ్లడానికి ఉచిత బస్సు ఎంతో ఉపకరిస్తుందన్నారు. అనంతరం రెగ్యులర్‌గా ఆర్టీసీ బస్సుల్లో వెళ్లే ఇద్దరు ప్రయాణికులు, ఒక మహిళా కండక్టర్‌నీ శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# ఆర్థిక సాహాయం అందజేత



**చారగొండ, మేజర్ న్యూస్:** మండలంలోని గోకారం గ్రామానికి చెందిన దామెర్ల విజేందర్ కొన్ని రోజులుగా గొంతు సంబంధిత చికిత్స పొంది అనారోగ్యంతో ఇంటి దగ్గర ఉన్న విజేందర్ కు బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పగడాల ఆంజనేయులు 13,500 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో జనార్ధన్, మహేష్, వెంకటయ్య, నరసింహ, హరి, లక్ష్మయ్య,, రమేష్, భాస్కర్, అనిల్,రామకృష్ణ గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# గిరిజన ఉద్యోగులకు ఘన సన్మానం



**పాలమూరు మేజర్ న్యూస్:** ప్రభుత్వ ఉద్యోగం నుండి విరమణ పొందిన గిరిజన ఉద్యోగులను,జూనియర్ సివిల్ జడ్జ్ గా నియమితులైన వారిని,గిరిజన ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బాల్ సింగ్ నాయక్, కళ్యాణి లక్ష్మణ్ నాయక్, బేస్ స్పోకెన్ ఇంగ్లీష్ సంస్థ అధినేత పి .లక్ష్మణ్ గిరిజన ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి శంకర్, మూడ వత్ బాలు మహేంద్ర నాయక్, తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రనాయక్,గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు దేవుజా నాయక్ ముఖ్య సలహాదారులు అంతిరామ్ నాయక్ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# తిరుమలాపూర్‌లో సీఎం కప్ క్రీడలు



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న గ్రామస్థాయి సీఎం కప్పు క్రీడల పోటీలలో భాగంగా ఆదివారం రాజాపూర్ మండల పరిధిలోని తిరుమలాపూర్ గ్రామంలో వాలీబాల్, కబడ్డీ, కోకో క్రీడలను ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ రాములు నేతృత్వంలో నిర్వహించారు. వాలీబాల్లో మొదటి బహుమతి బంగారి వెంకటేష్ టీం, ద్వితీయ బహుమతి మల్లీ గోపాల్ టీం, కబడ్డీలో మొదటి బహుమతి నవీన్ నాయక్ టీం, ద్వితీయ బహుమతి బంగారి వెంకటేష్ టీంలు గెలుపొందడం జరిగింది. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా బీఎస్పీ మండల అధ్యక్షులు కాకరజాల యాదగిరి, రాజాపూర్ మండల యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ చింతకింది కృష్ణ, బిఆర్ఎస్ యూత్ వింగ్ మండల అధ్యక్షులు బంగారి వెంకటేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పోలేపల్లి చంద్రయ్య, గ్రామస్తులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



# దినేష్ సేవలు అమోఘం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:** అమ్మ వారి సేవలో కమిటీ సభ్యుడు దివంగత దినేష్ లాహిటి సేవకులు అమొఘమని లోకాయపల్లి లక్ష్మమ్మ దేవాలయ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు, సలహా సమితి సభ్యులు పేర్కొన్నారు.ఆదివారం దినేష్ కుమార్ లాహోటిగ సంతాప సభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దినేష్ లాహోటి గవల్ అందించిన సేవలు శ్రీ లోకపల్లి లక్ష్మమ్మ దేవాలయ నిర్మాణము, కోట ఆంజనేయస్వామి నిర్మాణము, అన్నదాన భవనము నిర్మాణం జాతర ఉత్సవాలలో ఆయన అందించిన సేవలు ఎన్నో ఉన్నాయని అన్నారు. లక్ష్మమ్మ జాతరలో, తిమ్మప్ప స్వామి జాతరలో ప్రతి సంవత్సరం మంచినీటి సౌకర్యాన్ని భక్తులకు అందించే వారిని ఆలయ కమిటీ సభ్యులు పలువురు సేవలను జ్ఞాపకం తెచ్చుకొని శ్రద్ధాంజలిఘటించారు. కార్యక్రమాన్ని నిర్వహించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఇ సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ క అధ్యక్షులు రాంబాబు , ఆలయ పూజారి సోమశేఖర స్వామి,ఎల్ రాధాకృష్ణ,, వేముల మధుసూదన్ రెడ్డి, ఎల్ అశోక్, ఆర్ భాస్కర్ రెడ్డి, కుఆనంద్, చంద్రశేఖర్ గౌడ్, రమాకాంత్, మాజీ ఎంపిటిసిబి రామ్ రెడ్డి, సలహా సమితి సభ్యులు శ్రీనివాస్ లాహోటి, ఆత్మ రమ్ ఎడ్కే పాల్గొన్నారు.

# ఏకగ్రీవంగా ఆరు బూత్ కమిటీలు ఎన్నిక



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండల కేంద్రంలోని ఆదివారం నిర్వహించిన సమావేశంలో 241,242,243,245,246, 249 బూత్ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మికాంత్ రెడ్డి,బీజేపీ జిల్లా నాయకులు నర్సన్ గౌడ్,తిరుపతి రెడ్డి, మండల నాయకులు భాస్కర్ రెడ్డి వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. నూతనంగా ఎన్నుకోబడిన కమిటీ అధ్యక్షులు పార్టీ అభివృద్ధికి రానున్న స్థానిక ఎన్నికల్లో పార్టీ గెలుపు లక్ష్యంగా ఒక సైనికుడిగా పని చేయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాజేష్ యాదవ్.వై డి గుప్తా, ఎం వేణుగోపాల్. ఎల్లిగండ్ల వెంకటేష్. మోహన్ రెడ్డి. కృష్ణ చైతన్య. బాలరాజ్ గౌడ్.నరేష్ గౌడ్.మహేష్.రాము తదితరులు పాల్గొన్నారు.

# కరాటే పోటీల్లో కింగ్ షోటోకాన్ ప్రతిభ : 21 పతకాలు సాధించిన విద్యార్థులు






**మహబూబ్నగర్ మేజర్ న్యూస్:** కింగ్ షోటు ఖాన్ విద్యార్థులు ట్కదరాబాద్ యూసుఫ్ గూడలోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో ఆదివారం జరిగిన మార్షల్ ఆర్ట్స్ ఓపెన్ చాంపియన్ షిప్ లో జిల్లాకు చెందిన కింగ్ షోటోకాన్ కరాటే అకాడమీ విద్యార్థులు ప్రతిభచాటి పతకాలు సాధించినట్లు ఫౌండర్ జహంగీర్ పాషా ఖాద్రీ తెలిపారు. ఈ పోటీల్లో విద్యార్థులు 7 బంగారు పతకాలు, 6 రజత పతకాలు, 8 కాంస్య పతకాలు సాధించినట్లు తెలిపారు. విద్యార్థులను హజ్రత్ మౌలానా సయ్యద్ ఆలే మహ్మద్ షబ్బర్ పాషా ఖాద్రీ , చార్మినార్ ఎమ్మెల్యే మీర్ జుల్ఫికర్‌అలీ, మహ్మద్ సల్మాన్ అహ్మదాఖాన్, డాక్టర్ మహ్మద్ షోయబ్ అహ్మద్ ఖాన్ అభినందించారు. కార్యక్రమంలో సీనియర్ కరాటే మాస్టర్ తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంఖుస్థాపన

(మొదటి పేజీ తరువాయి)



రుణాలను రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు రుణాలు అందించేందుకు మెగా రుణమేళా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా కపిలవాయి దిలీప్ ఆధ్వర్యంలో నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు మెగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని, ఈ సదవకాశాన్ని నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లాలోని వివిధ సంక్షేమ శాఖల వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ముందుకు వచ్చినట్లు తెలియజేశారు. నిరుద్యోగ యువతకు వృత్తి నైపుణ్యం ఇచ్చేందుకు యునైటెడ్ ఇండియా వారు ఒప్పందం చేసుకున్నారని తెలియజేశారు. స్థానిక శాసనస భ్యులు తుడి మెఘా రెడ్డి మాట్లాడుతూ వనపర్తి జిల్లాను ఏ శాసనసభ్యులు అభివృద్ధి చేయని విధంగా అభివృద్ధి చేస్తున్నానని ఈ ఒక్కరోజే దాదాపు 136 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్స వాలు చేసుకోవడం జరిగిందన్నారు. పట్టణానికి రాబోయే 25 సంవత్సరాల వరకు తాగునీటి సమస్యలు రాకుండా ఉండేందుకు అమృత్ 2.0 పథకం కింద పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిన సందర్భంగా జిల్లాలో అభివృద్ధి చేసిన పనులకు ప్రజా విజయోత్సవాలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఆర్డీఓ సుబ్రమణ్యం, తహసిల్దార్ రమేష్ రెడ్డి, ఆర్ అండ్ బి కార్యనిర్వాక ఇంజనీరు దేశ్యా నాయక్, పంచాయతీరాజ్ ఇంజనీరు మల్లయ్య, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ పి మహేష్ రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్ వనపర్తి నంద్యాల చైర్మన్ గోవర్ధన్ సాగర్ మున్సిపల్ వైస్ చైర్మన్ పి కృష్ణ, ఇతర ప్రజా ప్రతినిధులు మంత్రి వెంట పాల్గొన్నారు.

# సిపిఎం జిల్లా మహాసభను విజయవంతం చేయండి

## - సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. ఆంజనేయులు




**కల్వకుర్తి మేజర్ న్యూస్:** ఈనెల 14, 15 తేదీలలో అచ్చంపేట పట్టణంలో నిర్వహిస్తున్న సిపిఎం పార్టీ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి, ఆంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా కల్వకుర్తి పట్టణంలో మహాసభల గోడపత్రికను విడుదల చేశారు, అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ మహాసభలకు సిపిఎం జాతీయ నాయకులు కామ్రేడ్ బి వి, రాఘవులు ముఖ్యఅతిథిగా హాజరవుతారన్నారు, అదేవిధంగా ప్రజా వాగ్గేయకారుడు ఎమ్మెల్సీ గోరటి వెంకన్న వస్తున్నారని ఈ మహాసభలకు సిపిఎం పార్టీ సభ్యులు కార్యకర్తలు వివిధ ప్రజా సంఘాల నాయకులు ప్రజలు కార్మికులు వ్యవసాయ కూలీలు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు ఏపీ. మల్లయ్య, పులిజాల పరుశురాములు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బాల్ రెడ్డి, జిల్లా నాయకులు కిషోర్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు జమాలుద్దీన్, గ్రామ శాఖల కార్యదర్శులు శ్రీనివాసులు,యాదయ్య, పరమేష్, సిఐటియు కెవిపిఎస్ నాయకులు శంకర్ ,మహేష్ ,అశోక్, కుర్మయ్య తదితరులు ఉన్నారు.

# సరస్వతి దేవి ఆలయ నిర్మాణానికి 51000 రూపాయలు వితరణ

## - బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి సురటీ రవితేజ




**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండల కేంద్రంలో రాయచూర్ కి వెళ్లే రోడ్డు పక్కన నూతనంగా నిర్మిస్తున్న చదువుల తల్లి సరస్వతి దేవి ఆలయ నిర్మాణానికి మండల కేంద్రానికి చెందిన బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి సురటి హరితేజ 51,000 రూపాయలు వితరణ చేయడం జరిగిండి.మరికల్ పట్టణ అభివృద్ధి కొరకు తన వంతు సహకారాలు ఎల్లప్పుడు ఉంటావని తెలిపారు.

# సిఎంను కలిసిన జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట్ల మధుసుధన్ రెడ్డి



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఎన్నికల ఫలితాలు వెలువడిన సందర్భంగా జిల్లా జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట్ల మధుసుధన్ రెడ్డి ఆదివారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి, ముఖ్యమంత్రి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది. అందుకు ముఖ్యమంత్రి నూతన జిల్లా యూత్ అధ్యక్షునికి శుభాకాంక్షలు తెలుపుతూ పార్టీ జిల్లాకు మంచి పేరు తీసుకొని రావాలని తెలీజేశారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సరకాలం పూర్తయిన సందర్భంగా ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి, మరియు ఆరు గ్యారెంటీ హామీల అమలుపై ప్రజలకు వివరించాలని ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి అన్నారు. ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి నేషనల్ సెక్రటరీ శ్రావణ్ పాల్గొన్నారు.

# అచ్చంపేట ఎమ్మెల్యేని కలిసిన ఐజ శిక్షావలి



**అలంపూర్ మేజర్ న్యూస్:** అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణని మర్యాదపూర్వకంగా కలిసిన అచ్చంపేట ఇంచార్జ్ మరియు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలి ఆచారి ప్రజాపాలనలో భాగంగా కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయిన సందర్భంగా విజయోత్సవాలు చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి మరియు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాలకు ఇన్చార్జిలుగా 119 మంది కాంగ్రెస్ పార్టీ నాయకులను నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఈరోజు అచ్చంపేట నియోజకవర్గ ఇన్చార్జిగా మాస్టర్ షేక్ షావలి ఆచారిని నియమించిగా వారు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణని మర్యాదపూర్వకంగా కలిసి రేపు జరగబోయే ప్రోగ్రాం గురించి చర్చించడం జరిగింది. అందులో భాగంగా రేపు అనగా 9 సోమవారం సాయంత్రం మూడు గంటలకు అచ్చంపేట ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నందు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తూ తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా మరియు తెలంగాణ ఉద్యమంలో ఒక కీలక ఘట్టానికి డిసెంబర్ 9న ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ పట్ల ఒక కీలక నిర్ణయాన్ని తీసుకొని తెలంగాణ ఏర్పాటు దిశగా అడుగులు వేసినటువంటి సందర్భంగా మరియు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయిన సందర్భంగా ఈ యొక్క సభ నిర్వహిస్తూ ప్రజలకు యువకులకు మహిళలకు సబ్బన్న వర్గాలకు కృతజ్ఞతా సభగా నిర్వహించడానికి నిర్ణయించడం జరిగింది

# ఏకతాటిపై వస్తేనే హక్కులను సాధించుకుంటాం

## - సగర సంఘం రాష్ట్ర కార్య నిర్వాహక సభ్యులు పడకంటి వివేకానంద



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** సగరులందరూ ఏకతాటిపై వస్తేనే మన హక్కులను సాధించుకుంటామని సగర సంఘం రాష్ట్ర కార్యనిర్వాక సభ్యులు పడకంటి వివేకానంద తెలిపారు. ఆదివారం కల్వకుర్తి పట్టణంలోని సగర సంఘం భవనంలో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు, ఈ సమావేశానికి రాష్ట్ర, జిల్లా, మండల అధ్యక్ష, కార్యదర్శులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సగరులను బిసి, డి, నుండి బిసి, ఏ కు మార్చే వరకు ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు, సగరులు అన్ని రంగాల్లో వెనుకబడ్డారని ఇకనుండి అయినా కలిసి రావాలన్నారు, రాజకీయాల్లో సగరులను గుర్తించడం లేదని, చట్టసభల్లో మన గోడును వినిపించే నాదుడే లేడని పేర్కొన్నారు, ఓటు బ్యాంకు కోసమే మనల్ని ఉపయోగించుకుంటున్నారన్నారు, ఇప్పటి నుండైనా అన్ని రంగాల్లో ముందుండేందుకు పోరాటం చేయాలని, పోరాటంతోనే సగరులకు గుర్తింపు వస్తుందన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి పడకంటి రాజు, జిల్లా నాయకులు వావిలాల భీమయ్య, మండల అధ్యక్షులు వావిలాల సురేష్, టౌన్ అధ్యక్షులు రొట్టె రాజు, యువజన అధ్యక్షులు బూర్గుల భరత్, అంతయ్య, జంగయ్య, యాదయ్య, కృష్ణయ్య, యాదగిరి, నరేష్, శ్రీకాంత్, అర్జున్, తదితరులు ఉన్నారు.

# ఎస్సి వర్గీకరణ కోసం మాదిగలు మరో పోరాటానికి సిద్ధం కావాలి

## - ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అనుబంధ సంఘాల సమన్వయకర్త గంధం గట్టయ్య మాదిగ




**వనపర్తి రూరల్ మేజర్న్యూస్:** మండల పరిధిలోని అంజనగిరి గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ సమావేశం నిర్వహించారు ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథి గా గంధం గట్టయ్య హాజరై మాట్లాడుతూ ఎస్సి రిజర్వేషన్ల వర్గీకరణ చేసుకోవచ్చని రాష్ట్రాలకు అధికారం ఇస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్నటువంటి అలసత్వాన్ని నిరసిస్తూ గ్రామాలలో మాదిగలను చైతన్యం చేస్తూ వర్గీకరణ కోసం కలిసి రావాలని పిలుపునివ్వడం జరిగింది సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తూ నిండు శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక ఆర్డినెన్స్ తీసుకువచ్చిన ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తామని దేశంలోనే మొట్టమొదటి స్థానంలో తెలంగాణ రాష్ట్రం ఉంటుందని తెలపడం జరిగింది కానీ ఎస్సీ వర్గీకరణ అమలు చేయకుండా జాప్యం చేస్తూ 50 వేల పైచిలుకు ఉద్యోగాలను భర్తీ చేయడం జరిగింది దీనితో మాదిగలకు తీవ్ర అన్యాయం జరిగింది అని గత ప్రభుత్వంలో నియామకాలు లేకపోయినప్పటికీ వచ్చిన ప్రభుత్వం వెనువెంటనే ఇచ్చినటువంటి నియామకాలు అందులో వర్గీకరణ అమలు లేకపోవడంతో తీవ్రంగా నష్టపోతున్నారు మాదిగలు కావున ఇకమీదట ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన తర్వాతే నియామకాలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశం అనంతరం గ్రామ ఏమ్మార్పిఎస్ కమిటీ ఎన్నుకోవటం జరిగింది. కమిటీ సభ్యులుగా గౌరవ అధ్యక్షులు బంకల రాము మాదిగ సలహాదారులు బంకల రమేష్ మాదిగ అధ్యక్షులు చింతకుంట హేమంత్ మాదిగ ఉపాధ్యక్షులు ద్యారపోగు అరుణ్ కుమార్ మాదిగ ప్రధాన కార్యదర్శి గంధం హేమవర్ధన్ మాదిగ కోశాధికారి గొల్లకుంట విజయ్ కుమార్ మాదిగ సోషల్ మీడియా ఇంచార్జి బంకల రవికుమార్ మాదిగ కార్యదర్శులుగా బంకల రమేష్ మాదిగ, ద్యారపోగు హేమవర్ధన్ మాదిగ, గంధం బాలు మాదిగ సభ్యులుగా ద్యారపోగు కళ్యాణ్ మాదిగ బంకల సురేష్ మాదిగలను ఏకగ్రీవంగా ఎన్నుకోవటం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ మాదిగలు యువకులు విద్యార్థులు తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

# మాదిగ మహా గర్జనను విజయవంతం చేద్దాం



**కొత్తపల్లి మేజర్ న్యూస్ :** జనవరి 19న హైదరాబాదులో జరిగే మాదిగ మహా గర్జన సభను విజయవంతం చేయాలని కోరుతూ సభకు మద్దతుగా మహబూబ్ నగర్ జిల్లాలో చేపట్టే స్కూటర్ ర్యాలీని విజయవంతం చేయాలని కొత్తపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేష్ ఆధ్వర్యంలో కరపత్రం విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నారాయణపేట జిల్లా అధ్యక్షులు ఎమ్మార్పీఎస్ టీఎస్ సొంటి నరసింహులు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ గారి ఆధ్వర్యంలో మాదిగ హక్కుల కోసం నిరంతర పోరాటం చేస్తూ నేడు ఎస్సీ వర్గీకరణ అంశం పై సుప్రీంకోర్టు తీర్పుని అమలు చేయాలని ఎస్సీలను ఏబిసిడిలుగా వర్గీకరించిన తర్వాతనే ఉద్యోగ నియామక ప్రక్రియ చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ అదే విధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అభయహస్తం అమలు చేయాలని, అర్హులైన పేదలకే ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని మరియు డప్పు చెప్పు వృత్తిదారులకు 4వేల పింఛన్ ఇవ్వాలని మరియు అసైన్డ్ భూములను రెగ్యులరైజ్ చేసి పట్టాలు ఇవ్వాలని ముఖ్యంగా మాదిగ చర్మకారులకు లిడ్ క్యాప్ ద్వారా నిధులు మంజూరు చేసి నిరుద్యోగ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కాబట్టి మహబూబ్ నగర్ జిల్లాలో జరిగే స్కూటర్ ర్యాలీలో మాదిగ మరియు మాదిగ ఉపకులాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు డీలర్ కృష్ణయ్య, సందప్ప, చందు తదితరులు పాల్గొన్నారు.

## రెండు రోజులు భగీరథ నీళ్ళు బంద్

### - బిఏ ఈ. పుట్ట వెంకట్ రెడ్డి

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:** మరికల్ నుంచి నారాయణపేట వైపూ ఈ నెల 9 నుంచి 10 సాయంత్రం 6:00గంటల వరకు మొత్తం 24గంటలు నీటి సరఫరా నిలిపి వేయడం జరుగుతుందనీ మిషన్ భగీరథ ఏ ఈ వెంకట్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మరిక ల్ నుండి నారాయ ణపేట పోయే దారిలో కొత్త తండా దగ్గర మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీ అవుతున్న దునా లీకేజీ అవుతున్న పైపులు తీసి కొత్త పైపులు అమర్చటానికి నీటి సరపరా నిలిపివేయడం జరుగు తుందన్నారు. ఇట్టి పని పూర్తి కావడానికి సుమారు 24 గంటలు నీటి సరపరా ఆపివేయడం జరుగుతుందన్నారు. దీనివలన మన్యం కొండ నీటి శుద్ధి కేంద్రం నుండి నీటి సరపరా అయ్యే దేవరకద్ర, నారాయ ణపేట, మక్తల్ ఆసెంబ్లీనియోజకర్వార్గాలలోని (దేవర్కద్ర, నర్వ, మరికల్, ఊట్కూర్, నారాయణపేట, దామరగిద్ద మండలాలు, కౌకుంట్ల, చిన్నచింత కుంట, మక్తల్, దన్వాడ మండలాలు పాక్షికంగా, మక్తల్ నారాయణపేట మున్సిపాలిటీలు పూర్తిగా మొత్తం 245 గ్రామాలు మరియు 2 మున్సిపాలిటీలు నీటి సరపరా ఉండదనీ తెలిపారు.ప్రజలు సహకరించాలని కోరారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**లింగాల (బల్మూర్), మేజర్ న్యూస్:** బల్మూరు మండలం కొండనాగుల గ్రామంలోని శ్రీ ఉమామహేశ్వర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2014 - 2017 సంవత్సరంలో డిగ్రీ చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం కళాశాలలో ఘనంగా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. అందరూ ఒకచోట కలిసి యోగ సంక్షేమాలు తెలుసుకున్నారు. గురువులు నేర్పిన క్రమశిక్షణతో చదువుకొని ఈరోజు వివిధ స్థాయిలో ఉన్నామని తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గతంలో ప్రిన్సిపల్ గా పనిచేసిన శ్రీనివాసులు హాజరయ్యారు. కళాశాల అధ్యాపకులకు ఘనంగా సన్మానించారు. సందర్భంగా ప్రిన్సిపల్ ఫిరంగి రవి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు జరుపుకోవడం వల్ల విద్యార్థుల్లో స్నేహభావం పెరుగుతుందని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించినందుకు విద్యార్థులకు అభినందించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ధూప్ సింగ్ లకవత్, జానుబాబు, లక్ష్మా గౌడ్, శివకుమార్, ముంతాజ్ బేగం, గాయత్రి, పూర్వ విద్యార్థులు రవీందర్, రేణు బాబు, రూపేష్, వెంకటేష్ గౌడ్, కురుమూర్తి, కుమార్, తదితరులు ఉన్నారు.

## రాష్ట్రస్థాయి భగవద్గీత పోటీల్లో ద్వితీయ స్థానం సాధించిన విద్యార్థి



**మక్తల్ మేజర్ న్యూస్:** రాష్ట్రస్థాయి భగవద్గీత కంఠస్థ పోటీల్లో ద్వితీయ బహు మతి సాధించిన పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి హరికుమార్ ను హైదరాబాద్ భాగ్యనగర్ లోని ఆరోరా కళాశాల రామంతాపూర్ లో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రస్థాయి భగవద్గీతకంఠస్థ పోటీలలో హరికుమార్ పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో ద్వితీయ బహుమతిని సాధించి విశ్వహిందూ పరిషత్ ప్రాంత అధికారుల చేతుల మీదుగా తన తల్లిదండ్రుల సమక్షంలో బహుమతిని, ప్రశంసా పత్రమును అందుకోవడం జరిగింది. విద్యార్థి హరి కుమార్‌ను తల్లిదండ్రులు శారదమ్మ, కథలప్పను విశ్వహిందూ పరిషత్, బజరంగదళ్ మక్తల్ ప్రతినిధులు వి. భీమ్ రెడ్డి, సత్యనారాయణ గౌడ్,వాకిటి భీమన్న, మల్లికార్జున రావు, పసుపుల భీమేష్, రాహుల్ నరేష్ కుమార్, మూర్తి, అక్షయ్, నాగరాజు రవీందర్ రెడ్డి, అభినందించడం జరిగింది.

## రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా రఘురామ్ శివంత్ రెడ్డి



**నర్వ మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో, తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా 28,876 ఓట్లతో ఆదిక్యంతో మఖ్తల్ నియోజకవర్గం నర్వ మండల కేంద్రానికి చెందిన రఘురామ్ శివంత్ రెడ్డి ఎన్నిక కావడం జరిగింది. మఖ్తల్ నియోజకవర్గం నుండి రాష్ట్ర స్థాయికి ఎన్నికైన శివంత్ రెడ్డికి నియోజకవర్గ ప్రజలు, వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.

## మార్కెట్ యార్డ్‌ను సందర్శించిన చైర్మన్ పోమాల్ హరలింగం



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** నవాబుపేట్ మండల కేంద్రంలోని బాలాజీ వ్యవసాయ మార్కెట్ యార్డ్ ను పదవి బాధ్యతలు చేపట్టిన తొలిసారిగా నిన్న ఆదివారం నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ హరలింగం సందర్శించి, పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతుల ప్రభుత్వమని,మండల పరిధిలోని అన్ని గ్రామాల రైతుల కు మార్కెట్ యార్డ్‌లో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలను కల్పిస్తామని, ఈరోజు మార్కెట్ యార్డ్‌కు చాలా దాన్యం వచ్చిందని, మార్కెట్‌కు వచ్చిన ప్రతి గింజలు కొంటామని, మార్కెట్ యార్డ్ కొన్ని గదులు శిథిలావస్థకు చేరుకున్నాయని వాటిని త్వరలోనే మరమ్మత్తులు చేయిస్తామని,అవసరమైతే ఇంకా కొన్ని నూతన గదులను జడ్చర్ల శాసనసభ్యులు అనిరుద్ రెడ్డి సహకారంతో నిర్మించే విధంగా చర్యలు తీసుకుంటామని,మార్కెట్ యార్డ్ ను అభివృద్ధి పథంలో నడిపించే విధంగా పనులు చేస్తామని,రైతులకు గాని,మార్కెట్ సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉంటే తనతో నేరుగా చెప్పవచ్చునని అన్నారు.చైర్మన్ హరలింగం వెంట వైస్ చైర్మన్ తులసి రామ్ నాయక్,మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ నీలకంఠ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోట్ల రాజేష్,కొల్లి నరసింహులు,శిర్పసత్యం, శ్రీనివాస్ యాదవ్,అంజి యాదవ్,తిరుపతయ్య, మరికంటి నరసింహులు తదితరులు ఉన్నారు.

## ముదిరాజ్ అన్ని రంగాల్లో రాణించాలి

### - దామరగిద్దలో పండుగ సాయన్న విగ్రహ ప్రతిష్టాపనకు ఆ సంఘం నాయకుల తీర్మానం



**దామరగిద్ద మేజర్ న్యూస్:** ముదిరాజ్ లంతా ఐక్యంగా ఉండి రాజకీయంగా, ఆర్థికం గా ఎదగాలని ముదిరాజ్ సంఘం జిల్లా నాయకులు పుట్టి ఈదప్ప, వత్తు గుండ్ల హనుమంతు, బాపన్ పల్లి తిప్పన్న, లింగారెడ్డి పల్లి మొగులప్ప అన్నారు. ఆదివారం పండుగ సాయన్న విగ్రహ ప్రతిష్టాపన చేయాలని ఉద్దేశంతో మండల కేంద్రంలో మండల స్థాయి ముదిరాజ్ సంఘం ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. సమావేశంలో భాగంగా పలువురు మాట్లాడుతూ ముదిరాజ్ ఐక్యంగా లేని కారణంగానే అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నామున్నారు. ముదిరాజులు ఐక్యంగా ఉండి రానున్న స్థానిక ఎన్నికల్లో తమ అభ్యర్థులను గెలిపించుకునేందుకు కృషి చేయాలన్నారు. పండుగ సాయన్నను చరిత్రను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. ఒకనాడు రాజులుగా ఉన్న ముదిరాజులు ఈనాడు రాజులుగా ఎందుకు కరాదన్నారు. ముదిరాజ్ కులాన్ని చైతన్యపరిచి రాజాధికారం కోసం పోరాటం చేయాలన్నారు. గ్రామ గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు ఏ అవసరం వచ్చినా తన అభ్యర్థి కోసం ముందుండి పోరాటం చేయాలన్నారు. అందుకు ముదిరాజులంతా ఐక్యం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దామరగిద్ద మండల కేంద్రంలో పండుగ సాయన్న విగ్రహ ప్రతిష్టాపన జనవరి నెలలో ప్రతిష్టించేందుకు పెద్దల సమక్షంలో నిర్ణయించారు. విగ్రహాన్ని దాతను ముదిరాజ్ సంఘం సభ్యులంతా అభినందించారు. అనంతరం పండుగ సాయన్న విగ్రహ ప్రతి స్థాపన కమిటీని ఎన్నుకున్నారు. సుభాష్, చంద్రకాంత్, మాణిక్యప్ప, ఓం ప్రకాష్, నర్సింలు, చాపలి శ్రీనివాస్, బాపనపల్లి జల్లప్ప, బాలప్ప, బసవ రాజ్,అశోక్, ఊదరి నరసింహ, ముదిరాజ్ సంఘం యువ నాయకులు తదితరులు ఉన్నారు.

## నర్వ మండల నూతన యాదవ సంఘం ఏకగ్రీవ ఎన్నిక

### - నూతన మండల యాదవ సంఘం అధ్యక్షులు ఆర్ మల్లేష్ యాదవ్





**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండల కేంద్రంలో నిర్వహించన యాదవ సంఘం సమావేశంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రఘువీర్ యాదవ్, జిల్లా కన్వీనర్ తిరుపతయ్య యాదవ్, సదర్ కమిటీ జిల్లా అధ్యక్షులు బల్లప్ప యాదవ్, జిల్లా నాయకులు రాజేష్ యాదవ్, మరియు చెన్నప్ప యాదవ్ గార్ల ఆధ్వర్యంలో, నర్వ మండల అఖిల భారత యాదవ్ మహాసభ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నర్వ మండల యాదవ సంఘం అధ్యక్షులుగా ఆర్, మల్లేష్ యాదవ్, ఉపాధ్యక్షులుగా: వెంకటయ్య యాదవ్, రామచం ద్రయ్య యాదవ్, మొగిలప్ప యాదవ్, ప్రధాన కార్యదర్శిగా: శ్రీశైలం యాదవ్, కార్యదర్శులుగా: తిరుపతయ్య యాదవ్, శేఖర్ యాదవ్, చెన్నకేశవులు యాదవ్, సహాయ కార్యదర్శిలుగా: నర్సిములు యాదవ్, వెంకటన్న యాదవ్, ఎం, నర్సిములు యాదవ్, కోశాధికారిగా: నరేష్ యాదవ్, గౌరవాధ్యక్షులుగా: చిన్న మొగిల్లప్ప యాదవ్, యువజన విభాగం యాదవ సంఘం అధ్యక్షులుగా రాయికోడ్ అశోక్ యాదవ్ ఉపాధ్యక్షులుగా: వెంకటేష్ యాదవ్, నర్సిమ్మా యాదవ్, రవి యాదవ్, కార్యదర్శిగా: కృష్ణయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శిలుగా: కురుమూర్తి యాదవ్, సతీష్ యాదవ్, నగేష్ యాదవ్, కోశాధికారిగా: మల్లేష్ యాదవ్, కార్యవర్గ సభ్యులుగా: నరేందర్ యాదవ్, వెంకటేష్ యాదవ్, నవీన్ యాదవ్, తిరుపతి యాదవ్, మహేందర్ యాదవ్, శివ శంకర్ యాదవ్, చిన్న అయ్యాలప్ప యాదవ్ లను, ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గోపాల్ యాదవ్, చెన్నకేశవులు యాదవ్, నర్వ మండల యాదవ సంఘం నాయకులు రాయికోడ్ మల్లేష్ యాదవ్, ఐలప్ప యాదవ్, శేఖర్ యాదవ్, మాజీ ఎంపీటీసీ రవి కుమార్ యాదవ్, కతల్లప్ప యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ తల్లి విగ్రహం మార్చడమంటే తెలంగాణాను అవమానించినట్టే

### - బిఆర్ఎస్ సీనియార్ నాయకులు , జిల్లా సర్పంచ్ల సంఘం మాజీ ఉపాధ్యక్షులు,మాజీ సర్పంచ్ వై.శివప్ప



**కృష్ణ మేజర్ న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసలైన తెలంగాణ విగ్రహాన్ని మార్చడమంటే తెలంగాణను, యావత్ ప్రజలను అవమానించిన్నటేనని బిఆర్ఎస్ సీనియార్ నాయకులు , జిల్లా సర్పంచ్ల సంఘం మాజీ ఉపాధ్యక్షులు,మాజీ సర్పంచ్ వై.శివప్ప ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణను ప్రతిబింబించేలా ఉద్యమ సమయంలోనే రూపొందించిన తెలంగాణ తల్లి నిలువెత్తు దేవత మూర్తిగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. 6 గ్యారెంటీలంటూ తెలంగాణ ప్రజలను మోసం చేసి అధికారంలోకొచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు తెలంగాణ తల్లి విగ్రహం మార్పుపై పెద్ద కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వాలు మారినంత మాత్రాన తెలంగాణ తల్లి విగ్రహం, సాంస్కృతి సాంప్రదాయాలు మార్చడం, విడ్డూరమని విమర్శించారు. పాత తెలంగాణ తల్లి విగ్రహం కాదని సాధారణ మహిళా రూపంలో, చేతిలో బతుకమ్మకు మాయం చేసి కొత్తగా తెంగాణ తల్లి విగ్రహాన్ని ప్రతిష్టిస్తాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకోవడంలో అసలు తెలంగాణ తల్లా..? కాంగ్రెస్ తల్లా..? అని తెలంగాణను అవమానించడమేనని ఆయన ఆరోపించారు. తెలంగాణ ప్రజల ప్రతీక అయిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని మారిస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన హెచ్చరించారు.

## ఇష్టపడి చదివి అనుకున్న లక్ష్యం సాధించాలి

● పరీక్షల నియంత్రణ అధికారి డా రాజకుమార్




**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** ఆదివారం జిల్లా కేంద్రంలో డా జంగం విశ్వనాధ్ ఆధ్వర్యంలో లిప్రభుత్వ ఉద్యోగ విజేతలకు ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంకు పరీక్షల నియంత్రణ అధికారి ముఖ్యఅతిధిగా హాజరై, ప్రభుత్వ ఉద్యోగం గురుతర బాధ్యత అని,కష్టపడి కాదు ఇష్టపడి చదివి అనుకున్న లక్ష్యం సాధించాలని అన్నారు. డా రాజేందర్ సింగ్ ,జాయింట్ డైరెక్టర్, ఉన్నత విద్య శాఖవారు పాల్గొన్నారు.

## సత్యనారాయణ స్వామి వ్రతం చేసిన మండల అధ్యక్షులు

● పలువురు నాయకులు హాజరు



నవాబుపేట్ మేజర్‌న్యూస్: కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నీరటి రామచంద్రయ్య తన సొంత గ్రామమైన మండల పరిధిలోని రుక్కంపల్లిలో నిన్న ఆదివారం సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల మార్కెట్ కమిటీ చైర్మన్ హరలింగం, నవాబుపేట్ ఎస్సై విక్రమ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నవాజ్ రెడ్డి,దేపల్లి వెంకటేష్ గౌడ్,బంగ్లా రవీందర్ రెడ్డి, కోట్ల రాజేష్, అజర్ అలీ, శ్రీహరి, కొల్లూరు ఖాజా, రాజశేఖర్, ప్రేమ్ చంద్,పోమాల నరేష్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకటేష్ యాదవ్, కొల్లి నర్సింలు, శిర్పసత్యం, నర్సింలు, యాదయ్య, రామచంద్రయ్య, తదితరులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## తెలంగాణ తల్లి తెలంగాణ రాష్ట్రానికి ప్రతీక : బొవళ్ళ రాజశేఖర్



నవాబుపేట్ మేజర్‌న్యూస్: మండలపరిధిలోని గురుకుంట గ్రామానికి చెందిన మాజీ మండల యువత అధ్యక్షులు బొవళ్ళ రాజశేఖర్ తెలంగాణ తల్లి గురించి మాట్లాడు తూ"తెలంగాణ తల్లి"చిత్రం తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబించే విధంగా రూపొందించబడింది.ఈ చిత్రంలో ఒక భారతీయ స్త్రీ ప్రతిమ ఉంది,ఆమె ఆధునిక తెలంగాణ స్ఫూర్తిని ప్రతినిధీకరిస్తుంది. ఆమె చేతుల్లో వివిధ రకాల పంటల గింజలు ఉన్నాయి,ఇవి రాష్ట్ర వ్యవసాయ సంపదను సూచిస్తాయి. ఈమె పచ్చని రంగు చీర ధరించడం భూమి, ప్రకృతి, వృద్ధికి సంకేతంగా భావించబడింది. ఆమె పాదాల కింద ఉన్న నీలం రంగు ఆధారం సమాజం, ప్రజల మద్దతు, ఐక్యతను ప్రతినిధిత్వం చేస్తుంది. "తెలంగాణ తల్లి" రాష్ట్రాన్ని మాతృమూర్తిగా అభివర్ణిస్తూ,రాష్ట్ర ప్రజల కలలు, చరిత్ర, సంస్కృతి, త్యాగాలను ప్రతిబింబిస్తుంది. ఈచిత్రానికి మూలం రాష్ట్ర ఉద్యమంలో అమరుల త్యాగాలు ,వారు కలిగించిన తెలంగాణ స్వప్నం.ఇది మన ఆత్మగౌరవానికి నిలువెత్తు నిదర్శనం, పేర్కొన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేలు

**మదనాపురం మేజర్ న్యూస్ :** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో జరిగిన పలు వివాహ వేడుకలకు దేవరకద్ర నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి,జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఆదివారం నాడు హాజరయ్యారు.ఈ సందర్భంగా నూతన దంపతులను ఆశీర్వదించారు.కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి రాజశేఖర్ రెడ్డి,బిఆర్ఎస్ నాయకులు అజయ్ రెడ్డి, రాజాగౌడ్, ప్రభాకర్, అనిమోని మాసన్న యాదవ్, ఆవుల బాలకృష్ణ, రమేష్, మనోజ్ కుమార్, రిపోర్టర్ పల్లెపాగ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# అబద్ధాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్

● హామీలు అమలు చేయడంలో విఫలం ● పట్టణంలో భారీ బైక్ ర్యాలీ ● జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి





**కల్వకుర్తి మేజర్ న్యూస్:** అబద్ధాలతో కాంగ్రెస్ పార్టీ గద్దెనెక్కిందని జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి అన్నారు. ఆదివారం కల్వకుర్తి పట్టణంలోని పాలమూరు చౌరస్తా నుండి హైదరాబాద్ చౌరస్తా, శివాజీ చౌక్ మీదుగా తెలంగాణ తల్లి విగ్రహం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు, ఈ సందర్భంగా తల్లోజు ఆచారి మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలు వంద రోజుల్లో అమలు చేస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరం పూర్తయినప్పటికీ అమలు చేయకపోవడంపై విఫలమయ్యారని ఆచారి విమర్శించారు, ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, మహిళలకు 2500, పథకాల జాడనే లేదని మండిపడ్డారు, రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి అనేక సాకులతో రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు, దాదాపు సగం మందికి గాను రైతులకు రెండు లక్షల రుణమాఫీ జరగలేదన్నారు, కే ఎల్ ఐ కాలువ నీళ్లు నాగిళ్ల వరకు అందిస్తామని చెప్పి నేటి వరకు అందించలేదని విమర్శించారు, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు ప్రజల పక్షాన పోరాడుతామని పేర్కొన్నారు, పాల రైతులకు పాల బిల్లులు రాక రోడ్డుపై ధర్నాలు చేస్తుంటే ప్రభుత్వానికి పట్టదా అని ప్రశ్నించారు, రైతు ప్రభుత్వం అని చెప్పి రైతులను మోసం చేస్తున్నారని మండిపడ్డారు, కే ఎల్ ఐ కాలువ లో భూములు కోల్పోయిన రైతులకు నేటికీ నష్టపరిహారం చెల్లించలేదన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వ అరాచక పాలనపై ప్రజల్లో ఎండగడతామని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో నాయకులు దుర్గాప్రసాద్, రాంభూపాల్ రెడ్డి, శేఖర్ రెడ్డి, కండి హరి ప్రసాద్, రాఘవేందర్ గౌడ్, బండిల రామచంద్రారెడ్డి, రవి గౌడ్, బాబి, నరేష్ చారి, నరేష్ గౌడ్, సురేష్ గౌడ్, రాజశేఖర్, బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధే మా లక్ష్యం – జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి





**ఊర్కొండ, మేజర్ న్యూస్:** అభివృద్ధి చేయ డమే లక్ష్యంగా ముం దుకు వెళుతున్నా మని జడ్చర్ల ఎమ్మెల్యే జనం పల్లి అనిరుద్ రెడ్డి అ న్నారు. ఆదివారం మండ ఓలంలోని ము చ్చర్లపల్లి, ఇప్పపహాడ్ గ్రామాల్లో సీసీ రోడ్లు, గుండ్ల గుంటపల్లిలో అంగన్ వాడీ భవనం నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. అదేవిధంగా జకినాలపల్లిలో తుర్క చెరువు 5 కోట్ల 74 లక్షలతో నిర్మాణం, రాచాల పల్లి వద్ద రూ.2 కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం జకినాల పల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టుతున్నామని అందులో భాగంగానే నేడు ఈ పనుల శంకుస్థాపనలు అని తెలిపారు. ప్రజాపాలనలో భాగంగా రైతు రుణమాఫీ, గృహజ్యోతి అమలు చేయడం జరిగిందని ప్రతిపక్షాలు అనవసరమయిన రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. గత పదేళ్ల పాలనలో ఇచ్చిన హామీలు అమలు చేయని వారు సైతం నేడు విమర్శలు చేయడం వారి అవివేకమని పేర్కొన్నారు. సంవత్సర కాలంలోనే ఇచ్చిన హామీలు అమలు చేయడమే కాకుండా కొత్తవి కూడా అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని వెల్లడించారు. రెండు లక్షల పైన ఉన్న రైతులకు త్వరలోనే రుణమాఫీ చేస్తామని, రైతు భరోసా సైతం సంక్రాంతి తర్వాత అకౌంట్లలో జమ చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వెంకటయ్య గౌడ్, కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ సర్పంచ్ ద్యాప నిఖిల్ రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్, మైనారిటీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సమి, కాంగ్రెస్ యువజన విభాగం మండల అధ్యక్షులు ఆదినారాయణ, నాయకులు పర్వత్ రెడ్డి, శ్యామ్ సుందర్ రెడ్డి, పోలె శంకర్, మనోహర్ రెడ్డి, ధర్మేందర్ రెడ్డి, అరిఫ్, జంగా రెడ్డి ఉన్నారు.

**108 అంబులెన్స్ ప్రారంభం: ఊర్కొండ :** రాష్ట్ర ప్రభుత్వం మండల కేంద్రానికి నూతనంగా కేటాయించిన అంబులెన్స్ జనంపల్లి అనిరుద్ రెడ్డి ప్రారంభించి కొద్దిసేపు డ్రైవ్ చేశారు. మండలానికి అంబులెన్స్ కేటాయించడం పట్ల మండల ప్రజలు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు.

# భారత రాజ్యాంగం వైపు ప్రపంచ దేశాలు

● ఎంపీ మల్లు రవి ఎమ్మెల్యే మెగా రెడ్డి



**గోపాలపేట మేజర్ న్యూస్:** డాక్టర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం నీ ప్రపంచ దేశాలు అవలంబిస్తున్నాయని నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ మల్లు రవి అన్నారు ఆదివారం మండల కేంద్రంలోని బస్టాండ్ దగ్గర వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి తో కలిసి మహాత్మ జ్యోతిరావు పూలే డాక్టర్ అంబేద్కర్ బాబు జగజీవన్ రావు విగ్రహాలను ఆవిష్కరించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ విగ్రహాలను ఆవిష్కరించడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు ఎస్సీ ఎస్టీ బీసీ అన్ని కులాల వారు అభివృద్ధి చెందింది అంటే అంబేద్కర్ రచించిన గ్రంథమే అని కొనియాడారు ప్రపంచ దేశాలు ఆయన రాసిన రాజ్యాంగాన్ని పాటిస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న స్కిల్ డెవలప్మెంట్ కొరకు పార్టీలకతీతంగా అన్ని వర్గాల యువత సద్వినియోగం చేసుకో వాలని మల్ల రవి తెలిపారు ఎమ్మెల్యే మెగా రెడ్డి మాట్లాడుతూ ఆయన స్ఫూర్తితోనే ప్రజా ప్రతినిధులు అభివృద్ధి పనులుచేపడుతున్నారని గుర్తు చేశారు అనంతరం డీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ విశారదన్ మహారాజు మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి చెన్నయ్య అంబేద్కర్ గురించి మాట్లాడరు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు కొంకి వెంకటేష్ సామెల్ కర్రోళ్ల భాస్కర్ శ్రీనివాసులు ఎద్దుల గోపాల్ కొమ్మిరి వెంకటేష్ కొంకీ రమేష్ ఎంగరి గల్ల బాలస్వామి కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్య శిలా రెడ్డి బాలరాజు ఎండి మతిన్ తదితరులున్నారు.





## ఆర్థిక సహాయం అందించిన తోటి కార్మికులు



**దామరగిద్ద మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని కానుకుర్తి గ్రామానికి చెందిన మ్యాతరి నర్సింలు ఇటీవల హైదరాబాద్‌లో భవన నిర్మాణ పనులు చేస్తుండగా ప్రమాదవశత్తు కింద పడి మరణించాడు. వారి కుటుంబం పేదరికంలో ఉండడంతో తమ వంతుగా(21,000/) ఇరవై ఒక్కవేల రూపాయలు ఆర్థిక సహాయం చేసి వారి కుటుంబానికి భరోసా కల్పించారు.భవిష్యత్తులో పిల్లల చదువులకు, పోషణకు సహాయం చేయడానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమ%శీ%లో అంబేత్కర్ సంఘం ,నాయకులు యు ,అశోక్, సాయిరాం,జి .లాలు, వెంకటయ్య, నర్సింలు బసప్ప, శ్రీను, క్రిష్ణ, బాబా , వెంకటప్ప, కాశప్ప, అనంతయ్య,తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం జిల్లా మహాసభను విజయవంతం చేయండి

### - సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. ఆంజనేయులు



**కల్వకుర్తి మేజర్ న్యూస్:** ఈనెల 14, 15 తేదీలలో అచ్చంపేట పట్టణంలో నిర్వహిస్తున్న సిపిఎం పార్టీ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి, ఆంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా కల్వకుర్తి పట్టణంలో మహాసభల గోడపత్రికను విడుదల చేశారు, అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ మహాసభలకు సిపిఎం జాతీయ నాయకులు కామ్రేడ్ బి వి, రాఘవులు ముఖ్యఅతిథిగా హాజరవుతారన్నారు, అదేవిధంగా ప్రజా వాగ్గేయకారుడు ఎమ్మెల్సీ గోరటి వెంకన్న వస్తున్నారని ఈ మహాసభలకు సిపిఎం పార్టీ సభ్యులు కార్యకర్తలు వివిధ ప్రజా సంఘాల నాయకులు ప్రజలు కార్మికులు వ్యవసాయ కూలీలు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు ఏపీ. మల్లయ్య, పులిజాల పరుశురాములు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బాల్ రెడ్డి, జిల్లా నాయకులు కిషోర్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు జమాలుద్దీన్, గ్రామ శాఖల కార్యదర్శులు శ్రీనివాసులు, యాదయ్య, పరమేష్, సిఐటియు కెవిపిఎస్ నాయకులు శంకర్ ,మహేష్ ,అశోక్, కుర్మయ్య తదితరులు ఉన్నారు.

## ఈనెల 11న ఓపెన్ ఇంటర్ ఓపెన్ ఎస్ఎస్సి అడ్మిషన్లు ప్రారంభం

**మక్తల్ మేజర్ న్యూస్:** సార్వత్రిక విద్యాపీఠము వారి ఆదేశానుసారము ఓపెన్ ఇంటర్ ఓపెన్ ఎస్ ఎస్ స్సి అడ్మిషన్లు ఈనెల 11 వరకు జరుగుతున్నాయి. అని ఆసక్తిగల అభ్యర్థులు 11 డిసెంబర్ లోపల అడ్మిషన్ పొందగలరని ఈ అవకాశం చివరిది అని తెలియజేస్తూ, మధ్యలో బడి మానివేసిన విద్యార్థులు, గృహిణులు, ఇతర వృత్తి పనులు చేస్తున్నటు వంటి వారందరికీ కూడా 15 సంవత్సరాలు పైబడి ఉంటే ఈ కోర్సులకు అర్హులు అని సమన్వయకర్త అనిల్ గౌడ్ ఒక ప్రకటనలో తెలియజేశారు.ఏవైనా సందేహాలు ఉన్నట్లయితే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కార్యాలయాన్ని సంప్రదించాలని లేదా ఈ నెంబర్ కు 9494270940 కాల్ చేసి రాజగోపాల్ ని కాల్వాలన్నారు.

## సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోవద్దు, తస్మాత్ జాగ్రత్త

### -జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** సైబర్ నేరగాళ్ల నుండి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరగాళు చూపే మోసపూరిత ఆశలకు గురికారాదని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతము అనేక రకాలుగా సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేయడం జరుగుతుందని అధిక లాభాల కోసం ఆశపడి ఆన్లైన్లో పెట్టుబడి పెట్టకండి ఎవరో చెప్పింది విని లేదా సోషల్ మీడియాలో యాడ్స్ చూసి మోసపోకండి, మీరు పెట్టుబడి పెట్టండి మరియు మీ బంధుమిత్రులతో పెట్టుబడి పెట్టించి అదిక లాభాలు పొందండి అంటూ ఆశ చూపించే చైన్ ఇన్వెస్ట్మెంట్ మోసపూరితమైనదని గ్రహించండి. ఎవరైనా కొత్త వ్యక్తులు మీకు క్యూఆర్ కోడ్ పంపించి దాన్ని స్కాన్ చేస్తే మీకు డబ్బులు వస్తాయని చెప్తే నమ్మకండి అది సైబర్ మోసం అని గ్రహించండి. ఆన్లైన్ లోన్స్ గురించి లోన్స్ యాప్లను మీ ఫోన్ లో డౌన్లోడ్ చేసినప్పుడు మీ ఫోన్లో ఉన్న అన్ని ఫోన్ నెంబర్లు ఫోటోలు మరియు మీ వ్యక్తిగత వివరాలు యాప్ వారు మీ అనుమతి లేకుండా తీసుకుంటారు తర్వాత మీరు తీసుకున్న లోన్ తిరిగి కట్టిన ఎక్కువ డబ్బులు కట్టమని ఆ వివరాలతో వేధింపులకు గురి చేస్తారు తస్మాత్ జాగ్రత్త అని ఆన్లైన్ లోన్ ఆప్స్ ద్వారా లోన్స్ తీసుకోరాదని సూచించారు. లోన్ ఆప్స్ వేధింపులకు మీలో మీరే బాధపడవద్దు, క్షణికావేశాలకు పోవద్దు. మీ కుటుంబ సభ్యులకు, స్నేహితులకు చెప్పండి మరియు 1930 కి లేదా డయల్ 100 కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

## సోనియమ్మ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించాలి : రాములు



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్:** శ్రీరంగాపూర్ మండల పరిధిలోని అనుబంధ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిసి ఎస్సి ఎస్టి మహిళా యువత ఎన్ఎస్ఈ వై సోషల్ మీడియా ఐఎన్టీయూసీ సేవాదళ్ వికలాంగుల మైనార్టీ ఫిషర్మెన్ రిటైర్డ్ ఎంప్లాయిస్ కార్యవర్గం కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గ్రామ అధ్యక్షులు మరియు వారి కార్యవర్గం మాజీ సర్పంచులు డైరెక్టర్లు వార్డ్ నెంబర్లు యావత్ పార్టీ నాయకులు కార్యకర్తలు కచ్చితంగా డిసెంబర్ 9 వరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరమైన సందర్భంగా నడుస్తున్నటువంటి ఉత్సవాలలో పార్టీ పరంగా ,ఘనంగా శ్రీమతి సోనియా గాంధీ గారి జన్మదినం డిసెంబర్ 9న ఉన్నందున ఘనంగా పాలాభిషేకం తో పాటు ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి సారథ్యంలో సంవత్సర పాలనలో శ్రీరంగాపూర్ మండల నాయకులతో కోఆర్డినేషన్ చేసుకొని ప్రజలకు జరిగిన రుణమాఫీ, ఉచిత కరెంటు ఉచిత ప్రయాణం, మహిళలకు వడ్డీ లేని రుణాలు, రైతులకు 500 బోనసు హాస్టల్ మే స్ డైట్ చార్జీ లా పెంపు సీనియర్ సిటిజన్లకు 25 శాతంతో కూడిన బస్సు ప్రయాణం పంటలు నష్టపోతే ఇచ్చినటువంటి పరిహారం గృహాలు కూలిపోతే ఇచ్చినటువంటి పరిహారం 500 గ్యాస్ సిలిండర్ ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో కార్యక్రమాలు మనం చేశాం కానీ ప్రజలకు వివరించడంలో పార్టీ పరంగా వెనుకబడ్డామనేటువంటి ఆలోచన విధానంతో దయవుంచి కచ్చితంగా మండల కేంద్రాల్లో మండల పార్టీ అధ్యక్షులు ముఖ్య నాయకులు కార్యక్రమాలు ఏర్పాటు చేసుకుని సమయాన్నికి కూడా పాల్గొనడాని,అవకాశం ఉంటుంది ఇది పీసీసీ నుండి ఖచ్చితమైన ఆదేశం ఇంకా అందరూ కూడా కార్యక్రమాన్ని చేపట్టాలని విజ్ఞప్తి చేయుచున్నాను.

## నేడు సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకోవాలని

### - డిసిసి మీడియా సెల్ కన్వీనర్ సీజే బెనహర్

**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్:** ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన ప్రదాత, ఏఐసిసి అగ్ర నాయకురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలను నేడు సోమవారం జిల్లావ్యాప్తంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా జరుపుకోవాలని డిసిసి మీడియా సెల్ కన్వీనర్ సిజే బెనహర్ ఆదివారం ప్రకటనలో తెలిపారు. గ్రామ, మండల కేంద్రాలు, నియోజకవర్గాల్లో సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకోవాలని, ఈ సందర్భంగా రక్తదాన శిబిరాలు, సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆయన కోరారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఉదయం 10.30 గంటలకు సోనియాగాంధీ జన్మదిన వేడుకలు జరుగుతాయని, పార్టీ ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. ఈ వేడుకల్లో పార్టీకి సంబంధించిన అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

## రియల్ ఎస్టేట్‌రంగంపై ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించాలి



**మహబూబ్‌నగర్ , మేజర్ న్యూస్:** బంగారు తెలంగాణ రియల్ ఎస్టేట్స్ మార్కెటింగ్ వెల్ఫేర్ అసోసియేషన్ మహబూబ్నగర్ కార్యాలయంలో జరిగిన కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు అన్సార్ హుస్సేన్ మాట్లాడుతూ రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి కి మంత్రులు మరియు శాసన సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ రేపటినుండీ జరిగే శాసనసభ సమావేశాలలో రియల్ ఎస్టేట్స్ రంగంపై శాసన సభ్యులందరూ చర్చించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చే ప్రధాన వనరులలో రియల్ ఎస్టేట్ రంగానిది ప్రధాన భూమిక కాబట్టి ఈ రంగం పై ప్రభుత్వం దృష్టి కేంద్రికరించి లక్షల మంది నిరుద్యోగులు ఈ రంగంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని ఇలాంటి రంగంపై దృష్టి సాధించి రియల్ ఎస్టేట్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ మరియు చిన్న చిన్న రియాల్టర్లను ఆదుకోవాల్సిన అవసరం ఉన్నదని తెలియజేశారు. ప్రభుత్వము జీవో నెంబర్ 257 ను వెంటనే రద్దుచేసి గ్రామపంచాయతీ లేఔట్స్ పై మిగిలి ఉన్న ప్లాట్లకు వెంటనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభించాలని కోరారు. ఐటీ రంగం మరియు కొత్త పరిశ్రమలను ఏర్పాటు చేయడం ద్వారా ఈ రంగం అభివృద్ధి చెందుతుందని తెలియజేశారు ఈ మధ్యకాలంలో కొన్ని కార్పొరేట్ సంస్థలు ఫ్రీ లాంచ్ ఆఫర్ మరియు బై బ్యాకు పేరుతో పేద మరియు సామాన్య ప్రజల కోట్ల రూపాయలు వసూలు చేసుకుని ఇప్పటివరకు నిర్మాణాలు చేయకుండా మోసం చేస్తున్నాయని అలాంటి వాటిపై గట్టి చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు . ఎల్ఆర్ఎస్ సామాన్య మధ్యతరగతి ప్రజలకు భారమవుతుందని ఎన్నికల ముందు ప్రభుత్వము %ూ=ూ% రద్దు చేస్తామని హామీ ఇచ్చిందని అలాంటి హామీని నెరవేర్చి పేద మరియు సామాన్య మధ్య తరగతి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని అన్నారు. ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారికి రియల్ ఎస్టేట్ రంగంపై మంచి అవగాహన ఉన్నదని వారు రియల్ ఎస్టేట్ రంగంపై దృష్టి పెడితే రియల్ రంగము కొత్త పుంతలు తొక్కి ఎంతోమంది ఉపాధి లేని నిరుద్యోగలకు ఉపాధి చూపిన వారవుతారని తెలియజేశారు. మహబూబ్నగర్ జిల్లాకు ఇంజనీరింగ్ మరియు న్యాయ కళాశాలలను కేటాయించి నందుకు ముఖ్యమంత్రి కి మరియు మరియు ఉమ్మడి జిల్లా శాసనసభ్యులందరికీ ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు డి.భాను ప్రతాప్ శ్రీనివాసులు , శివ శంకర్ ఖలీల్ , తదితర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



# ఈ నెల 10న తాండూరు సబ్ కలెక్టర్ కార్యాలయం ముట్టడి

● స్కాలర్‌షిప్‌ల కొరకు ఆందోళన ● ఆర్. కృష్ణయ్య పిలుపుతో రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు ● జాతీయ బీసీ సంఘం కార్య వర్గ సభ్యులు రాజ్ కుమార్ వెల్లడి



తాండూరు మేజర్ న్యూస్ (డిసెంబర్ 7)రాష్టంలో రాష్ట్రంలోని లక్షలాదిమంది పేద విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీల స్కాలర్షిప్‌లను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య పిలుపు మేరకు ఈనెల 10వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా అన్ని కలెక్టరేట్లు ఆర్డీవో కార్యాలయాలు ముట్టడి చేపడుతున్నామని జాతీయ బిసి కార్యవర్గ సభ్యులు తాండూర్ నియోజకవర్గ కన్వీనర్ రాజ్ కుమార్ కందుకూరి ఒక ప్రకటన విడుదల చేశారు. ఆర్ కృష్ణయ్య పిలుపులో భాగంగానే ఈనెల 10వ తేదీన తాండూర్ సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని వెంటనే ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను చెల్లించాలని గత మూడు సంవత్సరాల నుండి పెండింగ్ లో ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ స్కాలర్షిప్ లని వెంటనే విడుదల చేయాలని తాండూర్ లో ఉన్న హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని గురుకుల పాఠశాలల్లో వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ తాండూర్ సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని రాజ్ కుమార్ తెలిపారు.

# ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత

● ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 08)ః ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం కుల్కచర్ల మండల కేంద్రంలోని ఎర్ర గోవింద్ తండాలో కాళికామాత, ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒక గిరిజన తండాలో చక్కటి వాతావరణంలో ఆలయాలు ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. ఆలయ నిర్మాణం కోసం కృషిచేసిన ప్రతి ఒక్కరిని అభినందించారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, మాజీ ఎంపీపీ సత్య హరిశ్చంద్ర, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తండావాసులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా అయ్యప్ప మహా పడిపూజ

● పూజకు హాజరైన కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి



అయ్యప్ప స్వామి పూజలో పాల్గొన్న కార్పొరేటర్ హరిశంకర్ రెడ్డి

మేడిపల్లి మేజర్ న్యూస్ (డిసెంబర్ 08)ః పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 25వ డివిజన్ పరిధిలోని విహారిక కాలనీలో శ్రీ శ్రీ శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవం సుంకర చేతన్ స్వామి, జ్ఞాన్ హర్ష స్వామి ఆధ్వర్యంలో కృష్ణారావు గురుస్వామి నేతృత్వంలో అయ్యప్ప పడిపూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక కార్పొరేటర్ దొంతిరి హరి శంకర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం హరి శంకర్ రెడ్డి మాట్లాడుతూ అత్యంత పవిత్రంగా భక్తి శ్రద్దలతో గణపతి పూజతో మొదలై సుబ్రహ్మణ్య స్వామి, అమ్మవారి పూజ, అయ్యప్ప స్వామి అభిషేకం నేత్ర పరువంగా సాగుతూ పదినెట్టంబడి పూజా చేస్తూ ,ప్రత్యేకంగా భక్తి గీతాలు ఆలపిస్తూ, భజనలతో అయ్యప్ప స్వామి నామ స్మరణతో ఆ ప్రాంతమంతా మార్మోగిపోయింది.అనంతరం అయ్యప్ప స్వాములు అన్నప్రాసద వితరణలో పాల్గోన్నారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, కార్యదర్శి విజయ్ కుమార్, అశోక్ రెడ్డి, స్వాములు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మల్కాజిగిరి - సర్కిల్‌లో మద్యం షాపుల అక్రమాలు

● పార్కింగ్ ఏర్పాట్లు నిల్... రహదారులపైనే వాహనాల పార్కింగ్ ● చిరు తిండ్ల బండ్లదారుల నుంచి అక్రమ వసూళ్లు ● పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు ● ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజా సంఘాలు, ప్రజలు





మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 08)ః మేడ్చల్ జిల్లాలోని మల్కాజిగిరి సర్కిల్‌లో అనేక మద్యం షాపులు నిబంధనలు అతిక్రమిస్తూ సిట్టింగ్ సెంటర్లలో అనుమతులకు విరుద్ధంగా అక్రమ కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టే ఈ సిట్టింగ్ సెంటర్లు అనుమతులు లేకుండా వాటర్ బాటిల్ షాపులు, కూరాకు (బోటి, తలకాయ, చికెన్, మటన్), మిర్చి, భజ్జీ షాపులు, పాన్ షాపులు, చిప్స్ షాపులు నిర్వహిస్తూ అక్రమార్జనకు పాల్పడుతున్నాయి. వైన్ షాపుల యజమానులు చిరువ్యాపారుల షాపులు ఒక్కొక్కరుణించి రోజుకు సుమారు రూ. 200 నుండి రూ. 1000 వరకు వసూలు చేస్తున్నాయి. ప్రజల నుంచి డబ్బు దోచుకుంటున్నాయి. మద్యం సేవించే వారికి కనీసం త్రాగునీటి సౌకర్యం కూడా ఏ ఒక్క షాపులో లేదు. సర్కిల్ లోని 88 షాపుల యజమానులు ఈ చిరుతిండి బండ్ల నుంచి ప్రతి రోజు సుమారు లక్షల రూపాయల అక్రమంగా అర్జిస్తున్నారనటంలో అతిశయోక్తి లేదు. ఈ వ్యవహారం చిరుతిండి బండ్ల దారులు, మద్యం వినియోగదారులు తీవ్ర అభ్యంతరం వ్యక్తమౌతోంది. ఇక వైన్ షాప్స్ లు ప్రధాన రోడ్ల ఆక్రమణ వలన రోడ్డు ప్రమాదాలు కూడా చోటు చేసుకుంటున్నాయి. వైన్స్ షాప్స్ పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేసుకోకుండా ప్రధాన రహదారులను ఆక్రమించటం మూలంగానే రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయన్న విషయం స్పటమౌతోంది.ఇంత జరుగుతున్నా సంబంధిత ఎక్సైజ్ సీ.ఐ.లు, ఎస్సైలు, ఫుడ్ సేఫ్టీ అధికారులు వైన్ షాప్ పై చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సిట్టింగ్ సెంటర్ల నిర్వాహకులు నియమాలకు విరుద్ధంగా ఆహార పదార్థాలను విక్రయించటమే కాకుండా నాణ్యత లేని ఆహారం ప్రజలకు అందించడం వల్ల ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతోంది.

**మల్కాజిగిరి సూపరింటెండెంట్ నవీన్ కుమార్ వివరణ:**

ఈ అక్రమాలపై మల్కాజిగిరి సర్కిల్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ నవీన్ కుమార్ ను వివరణ కోరగా ఆయన మాట్లాడుతూ, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న షాపుల పై తక్షణమే చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే, అక్రమ ఆదాయ ఆరోపణలపై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

**ఫుడ్ సేఫ్టీ అధికారులు:**

జిల్లాలో ఫుడ్ సేఫ్టీ అధికారులు కూడా తమ బాధ్యతను నిర్వర్తించడం లో విఫలమవుతున్నారు. సిట్టింగ్ సెంటర్లలో ఆహార పదార్థాల విక్రయాలపై తనిఖీలు జరూపకపోవడం, ఆహార పదార్థాల నాణ్యతా ప్రమాణాలు పూర్తిగా దిగ జారడం వల్ల ప్రజల ఆరోగ్యంపై దీర్ఘకాలిక ప్రభావం ఉండే అవకాశం ఉంది. ప్రభుత్వ నిబంధనలు పాటించని షాపులను తక్షణమే మూసివేయాలని, ఆహార భద్రతా నిబంధనల అమలు చేయాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఎక్సైజ్ అధికారులపై చర్యలు తీసుకోవాలని, మద్యం షాపుల నిర్వహణ అక్రమాలపై దర్యాప్తు జరిపేందుకు ప్రత్యేక టీమ్ లను ఏర్పాటు చేయాలని ప్రజలు, పలు ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. మల్కాజిగిరి సర్కిల్‌లో మద్యం షాపుల అక్రమాలు ప్రజల ఆరోగ్యానికి పెను ముప్పుగా మారాయి. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి, ప్రజల ఆరోగ్య భద్రతను కాపాడేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రజల ఆరోగ్యంపై బాధ్యత వహించి, వైన్ షాప్స్ అక్రమాలను అరికట్టాల్సిన అవసరం ఉందని వారు కోరుతున్నారు.

# పేదింటి పెళ్లి కానుక కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్

● మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నరసింహులు, మూడు చింతల పల్లి మండల తాసిల్దార్ వెంకట నరసింహారెడ్డి



లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తున్న ఏఎంసీ చైర్మన్ నర్సింలు యాదవ్, తాసిల్దార్ వెంకట నరసింహారెడ్డి

షామిర్ పేట,మేజర్ న్యూస్(డిసెంబర్ 08)ః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు పేదింటి ఆడపిల్లలకు ఎంతో భరోసా ఇస్తున్నాయని మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నరసింహులు, మూడు చింతల పల్లి మండల తాసిల్దార్ వెంకట నరసింహారెడ్డి అన్నారు.ఆదివారం మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని శివ సాయి ఫంక్షన్ హాల్లో మండలంలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా మంజూరైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నిరుపేద కుటుంబాల్లో ఆడపిల్లల పెళ్లికి ఆర్థిక సహాయం చేయడమే ప్రభుత్వ లక్ష్యం. ఈ పథకాలు పేదింటి ఆడపిల్లల భవిష్యత్తుకు బలాన్నిస్తుంది. అర్హులైన ప్రతి ఒక్కరు ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి, అని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ప్రజా ప్రోత్సాహంప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించబడుతోందని, ఈ పథకాల వల్ల పేద కుటుంబాల్లో పెళ్లిళ్లు ఆర్థిక సమస్యల కారణంగా ఆగిపోకుండా జరుగుతున్నాయని వారు అభిప్రాయపడ్డారు.కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులుఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బాల్ నరసింహ, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రామిడి శశిధర్ రెడ్డి, యూసఫ్, కీసరి భానుచందర్, మూడు చింతల పల్లి మండల మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అవసరమైన సూచనసంక్షేమ పథకాల బలాన్ని ప్రతి కుటుంబం ఉపయోగించుకొని సామాజిక అభివృద్ధికి సహకరించాలని అధికారులు మరియు ప్రజాప్రతినిధులు సూచించారు. తెలంగాణ రాష్ట్రం సంక్షేమ పథకాల అమలులో దేశానికి ఆదర్శంగా నిలుస్తోంది.

# టిఎస్ యుటిఎఫ్ వికారాబాద్ జిల్లా విద్యా వైజ్ఞానిక సదస్సు మహాసభల వాల్ పోస్టర్

● ఆవిష్కరించిన పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి




వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 08)ః ఈనెల 14న పరిగి పట్టణంలో టిఎస్ యుటిఎఫ్ వికారాబాద్ జిల్లా 5వ మహాసభలను జయప్రదం చేయాలని పరిగి శాసనసభ్యులు టి రామ్మోహన్ రెడ్డి అన్నారు.ఆదివారం తన నివాసంలో జిల్లా మహాసభల వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఈ మహాసభల సందర్భంగా విద్యారంగం బలోపేతం కావడం కోసం రాష్ట్ర ప్రభుత్వానికి అవసరమైన సలహాలు, సూచనలు ఇచేలా చర్చలు జరపాలని కోరారు. ఆ దిశగా ప్రజా ప్రభుత్వం కచ్చితంగా అమలు జరిపేలా చర్యలు తీసుకుంటుందని అన్నారు.ఈ విద్యా వైజ్ఞానిక సదస్సులో జిల్లాలోని ఉపాధ్యాయులు, అధ్యాపకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు వెంకటరత్నం, ప్రధాన కార్యదర్శి రాములు, మహాసభల కన్వీనర్ వెంకటయ్య, జిల్లా నాయకులు మోహిజ్ ఖాన్, మల్లేష్, బుచ్చయ్య, వివిధ మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు దశరథ, శేఖర్, వెంకటేష్, జంగయ్య, సీనియర్ నాయకులు జైపాల్, బసప్ప శివరాజ్, అజ్మత్, శ్రీనివాస్ వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు స్ప్రింక్లర్ సెట్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**వంగూరు మేజర్ న్యూస్:** మండలంలోని కొండారెడ్డి పల్లి గ్రామంలో మండల రైతులకు స్ప్రింక్లర్ సెట్లను అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ రాష్ట్ర వ్యవసాయ కమిషన్ మెంబర్ కేవీఎన్‌రెడ్డితో కలిసి పంపిణీ చేశారు. తెలంగాణ ప్రభుత్వ ప్రజాపాలనలో భాగంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న విజయోత్సవాల సందర్భంగా ఆదివారం ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో రైతులకు కావలసిన స్ప్రింక్లర్ సెట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో పంపిణీ చేస్తున్న స్ప్రింక్లర్ సెట్లను రైతులు సద్వినియోగ పరచుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో భాగంగా రైతు భరోసా తో పాటు మిగిలిన రుణమాఫీని త్వరలో అమలు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ప్రతిపక్షాల విమర్శలకు తావివ్వొద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ అధికారులు స్థానిక నాయకులు రైతులు పాల్గొన్నారు.

## 21 క్వింటాల పి.డి.యస్ బియ్యాన్ని పట్టుకున్న పోలీసులు



**మక్తల్ మేజర్ న్యూస్:** పట్టణ కేంద్రంలో నారాయణపేట క్రాస్ రోడ్ దగ్గరికి మక్తల్ పోలీసులు పక్క సమాచారంతో పోలీసులు వెళ్ళగా అక్కడ బొలెరో వెహికల్ నెంబర్ %ఖూా 36జ%3067 గలదానిలో 42 మూతులు కట్టిన ప్లాస్టిక్ సంచిలో 21 క్వింటాళ్ల బియ్యం ,వీటి విలువ 42000/- రూ.లు లను నింపుకొని వెళుండగా పోలీస్ పట్టుకొని డి.టి ఎన్ఫోర్స్మెంట్ అయినా గురు రాజారావు కి సమాచారం అందించగా వారు పౌరసరఫరాల అధికారులు వచ్చి బొలెరో వాహనంలో తరలిస్తున్న బియ్యం పిడిఎస్ రైస్ అని నిర్ధారించి మక్తల్ పోలీస్ స్టేషన్ తీసుకువచ్చి ఈ బియ్యాన్ని తరలిస్తున్న వ్యక్తి ఎవరని విచారించగా అతని పేరు వీరేష్ %వా/శీ% నరసప్ప,వయసు: 27సం.లు, మల్కాపురం గ్రామం,రాయచూరు జిల్లా అని తెలిసింది ఈ వ్యక్తి కృష్ణ, మాగనూరు, మక్తల్ , ఊట్కూర్, మరికల్ పరిసర ప్రాంత గ్రామలలో తక్కువ ధరకు కొని కర్ణాటక రాష్ట్రానికి దొంగతనంగా తరలించి అదిక దరలకు అమ్ముతున్నాడు అని డి.టి ఎన్ఫోర్స్మెంట్ గురురాజ రావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మక్తల్ యస్.ఐ వై.భాగ్యలక్ష్మి రెడ్డి తెలిపారు.

## నూతన అంబులెన్స్ వాహనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి



**మదనాపురం మేజర్ న్యూస్ :** మదనపురం మండల కేంద్రంలోని పీహెచ్ సి లో నూతన అంబులెన్స్ ను వైద్య అధికారులు, వైద్య సిబ్బంది, స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ క్షతగాత్రులను వైద్యంకోసం తరలించేందుకు అంబులెన్సులు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ హయాంలో కుంటుపడిన వైద్య రంగాన్ని కాంగ్రెస్? ప్రభుత్వం ప్రక్షాళన చేస్తుంది , ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే వైద్యారోగ్య శాఖపై ఏకంగా రూ.10 వేల కోట్లు ఖర్చు చేసిందని తెలిపారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం 5లక్షల నుంచి 10 లక్షల కు పెంచామని, ఆరోగ్య సబ్ సెంటర్లు, పీహెచ్ సి లు, ఏరియా హాస్పిటల్స్ , మెడికల్ కాలేజీలు, నర్సింగ్ కాలేజీలకు %ా% 500 కోట్ల రూపాయలు విడుదల చేసిన చరిత్ర కాంగ్రెస్ దేనని అన్నారు, త్వరలో దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో వంద పడకల ఆస్పత్రి మరియు కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో 50 పడకల ఆసుపత్రి, మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, 2 వేల కోట్ల రూపాయలు లతో కొత్త ఉస్మానియా హాస్పిటల్ కు శంకుస్థాపన చేసుకోబోతున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భవాని, మార్కెట్ చైర్మన్ ప్రశాంత్, వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డే కృష్ణ, ప్రధాన కార్యదర్శి జగదీష్, డైరెక్టర్లువిజయ్, పావని, నాగన్న యాదవ్, మాజీ సర్పంచ్ సత్యం, యూత్ ప్రెసిడెంట్ కరాటే శీను, వీకే తిరుపతయ్య వైద్య సిబ్బందికాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే





**రాజాపూర్ మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని రంగారెడ్డి గూడ గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఆదివారం జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి నూతనంగా నిర్మించిన అంగన్వాడీ కేంద్రాన్ని పలువురు అధికారులు, పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ వర్కో ఫౌండేషన్ ఆధ్వర్యంలో తమ గ్రామంలో అంగన్వాడీ కేంద్రం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. అంగన్వాడి కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు కృషిచేసిన ఫౌండేషన్ కు, సంస్థ అధికారులకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విద్యకు తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని.. ఉన్నత విద్యే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ముమ్మందు జడ్చర్ల నియోజకవర్గంలోని అన్ని మండలాలలో అంగన్వాడి భవనాల ఏర్పాటుకు కృషి చేయనున్నట్లు ఆయన తెలిపారు. అంగన్వాడి భవన ప్రారంభానికి విచ్చేసిన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డికి అంగన్వాడీ కార్యకర్తలు వర్కో ఫౌండేషన్ అధికారులు శాలువాలు పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు, అంగన్వాడి కార్యకర్తలు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## తెలంగాణ తల్లి విగ్రహం మార్చడమంటే తెలంగాణను అవమానించడమే

**నారాయణపేట జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి అసలైన తెలంగాణ విగ్రహాన్ని మార్చడమంటే తెలంగాణను అవమానించడమే నని బి ఆర్ ఎస్ నారాయణపేట మండలం అధ్యక్షుడు వేపూర్ రాములు,మండల నాయకులు భింశప్ప,రాంచందర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.తెలంగాణను ప్రతిబింబించేలా ఉద్యమ సమయంలో నే రూపొందించిన తెలంగాణ తల్లి నిలువెత్తు దేవత మూర్తిగా తీర్చిదిద్దడం జరిగిందని అన్నారు.ఆ విగ్రహం కాదని సాధారణ మహిళా రూపంలో కొత్తగా తెంగాణ తల్లి విగ్రహాన్ని ప్రతిష్టిస్తామని రేవంత్ ప్రభుత్వ చర్యలు తీసుకోవడం తెలంగాణను అవమానించడమేనని అన్నారు. తెలంగాణ ప్రజల ప్రతీక అయిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని మారిస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

# మక్తల్ జాతరకు సీఎంకు ఆహ్వానం

### - రేవంత్ రెడ్డికి ఆహ్వాన పత్రిక అందించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

### - మంత్రి కొండా సురేఖ, తిరుపతి రెడ్డి, సినీ హీరో సిద్దు జొన్నలగడ్డకు సైతం ఆహ్వానం





**మక్తల్ మేజర్ న్యూస్:** పట్టణ కేంద్రంలోని పడమటి ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని కోరుతూ... సీఎం రేవంత్ రెడ్డిని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆహ్వానించారు. ఆదివారం సీఎం నివాసంలో రేవంత్ రెడ్డిని అర్చకులు, అధికారులతో కలిసి శాలువా కప్పి సత్కరించి, బ్రహ్మోత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రిక అందించి హాజరు కావాలని కోరారు. సీఎంతో పాటు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను సైతం ఆమె నివాసంలో కలుసుకొని సత్కరించి ఆహ్వాన పత్రిక అందించారు. ఇటు సీఎం సోదరుడు తిరుపతి రెడ్డిని సైతం కలిసి ఆహ్వాన పత్రిక అందించగా.. సినీ హీరో, డిజే టిల్లు ఫేమ్ సిద్దు జొన్నలగడ్డకు సైతం జాతర ఆహ్వాన పత్రిక అందించారు.ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ.. ఈనెల 13వ తేదీ నుంచి 19వ తేదీ వరకు మక్తల్ పడమటి ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరగనున్నాయని...15వ తేదీన రథోత్సవం జరగనుందని, జాతర పురస్కరించుకొని సీఎం, మంత్రి , ఇతర నేతలకు ఆహ్వాన పత్రిక అందించి.. హాజరు కావాలని కోరామని తెలిపారు. దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఉత్సవాలకు హాజరయ్యే అవకాశం ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో బాలకృష్ణారెడ్డి, లక్ష్మారెడ్డి, రవి కుమార్ యాదవ్, చంద్రకాంత్ గౌడ్ , అశోక్ గౌడ్ ,ఆలయ ధర్మకర్త ప్రాణేశాచారి, ఆనంద్ తీర్థాచారి, ఈవో శ్యాంసుందర్ ఆచారి, సత్యనారాయణ, శుభోదయ రాములు తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య www.suryaa.com
లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన
విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, కొకుంట్ల,
మూసాపేట, అడ్డాకుల, భూత్పూర్
గద్వాల జిల్లా : ఉండవెల్లి, కేటీదొడ్డి, గట్టు,
రాజోలి, మల్దకల్, ఇటిక్యాల, వడ్డేపల్లి, మానోపాడు
నారాయణపేట జిల్లా : నారాయణపేట ప్రతినిధి,
రూరల్, ఊట్కూర్, గుండుమాల్
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757